W W W.EPAPER.MAHADAILY.COM

మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

24-11-2025

## వైరా ఏసీపీగా పి.శ్రీనివాస్

వైరా పోలీస్ సబ్ డివిజన్ నూతన ఏసీపీగా పి.శ్రీనివాస్ నియమితులయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీలో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న ఆయన్ను వైరాకు బదిలీ చేస్తూ డీజీపీ బి.శివధర్ రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.వైరా ఏసీపీగా పనిచేసిన రెహమాన్ గత సెప్టెంబర్ 30న పదవీ విరమణ పొందడంతో, గత 52 రోజులుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది.



06



10

## ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టం

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి విశ్వవి ద్యాలయంగా అభివృద్ధి చెందుతున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు.



04

## మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని, మహిళల ఉన్నతికి పటిష్ట కార్యాచరణ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం రూరల్ మండలం బైపాస రోడ్ లో టిసీవి రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల సహాయ సంఘాల మహిళలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్టర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు.




02

# ఇంటికే ఇందిరమ్మ చీర



### ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం

అర్హత ఉన్న 18 ఏళ్లకు పైబడిన ప్రతి మహిళకు చీరలు అందించే విధంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసి పంపిణీ చేయనున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు. ఆదివారం మండల కేంద్రం పినపాక రైతు వేదికలో మండల ప్రత్యేక అధికారి తాతారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం ముఖ్యఅతిథిగా హాజరై ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు.

పినపాక, మహా

FOLLOW: @ANNTELUGU
24-11-2025
EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు





# ఇంటికే ఇందిరమ్మ చీర

**ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పాయం**

**18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ కు ఇందిరమ్మ చీర**

**మహిళ శక్తికి అండగా సీఎం రేవంత్ రెడ్డి: ఎమ్మెల్యే పాయం**

**పినపాక, మహా:**అర్హత ఉన్న 18 ఏళ్లకు పైబడిన ప్రతి మహిళకు చీరలు అందించే విధంగా అధికారులు ఇంటింటికీ వెళ్లి మొబైల్ యాప్ ద్వారా రిజిస్ట్రేషన్ చేసి పంపిణీ చేయనున్నట్లు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు తెలిపారు.ఆదివారం మండల కేంద్రం పినపాక రైతు వేది క లో మండల ప్రత్యేక అధికారి తాతారావు అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం ముఖ్యఅతిథిగా హాజరై ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తొలుతఎమ్మెల్యే పాయం ను ఐకెపి ఆధ్వర్యంలో మహిళ సంఘాల మహిళలు పూలు జల్లి, కోలాటంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం మాట్లాడుతూ...మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను గుర్తు చేస్తూ, మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత బస్సు ప్రయాణం, మహిళా సంఘాలకు ఆర్థిక బలం కల్పించే కార్యక్రమాలు కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రతి ఇంటికి ఇందిరమ్మ సన్న బియ్యం, చేనేతతో నేసిన నాణ్యమైన చీరల పంపిణీ కూడా ప్రభుత్వం అమలు చేస్తోందని తెలిపారు. ప్రజా పాలనలో మహిళా శక్తికి ప్రభుత్వం వెన్నుదన్నుగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గొంది గోపాలకృష్ణ, ఎంపీ ఓ వెంకటేశ్వరరావు, ఐకెపి ఎపిఎం విజయ, ఐకెపి మండల సమైక్య అధ్యక్షురాలు సావిత్రి వివో ఏ లు, డ్వాక్రా సంఘాల మహిళలు ,వివిధ శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం గౌడ్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉడుముల లక్ష్మ రెడ్డి,గంగిరెడ్డి వెంకట్ రెడ్డి, గంగిరెడ్డి శ్రీనివాస రెడ్డి,తోలెం అర్జున్ నాయకులు గొట్టెముక్కుల స్వతంత్ర రెడ్డి, కొంపెల్లి నాగేశ్వరరావు, సాంబశివరావు,మార్తా మనోజ్ పాల్గొన్నారు.





# పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించాలి



**అశ్వాపురం.మహా:** మండల కేంద్రం లో మరియు మొండికుంట ప్రధాన సెంటర్ ప్రజా టాయిలెట్లు ఏర్పాటు చేయాలని అశ్వాపురం మండల సిపిఎం పార్టీ డిమాండు చేసింది. ఆదివారం నాడు సిఐటియు కార్యాలయంలో సిపిఎం పార్టీ నాయకులు మాట్లాడుతూ, మండలంలో మేజర్ పంచాయతీలు అయిన అశ్వాపురం,మొండికుంట గ్రామాలకు చుట్టు పక్కన గ్రామాల వారు వివిధ పనుల నిమిత్తం నిత్య ఈ గ్రామాలకు వస్తూ పోతూ ఉంటారు. ముఖ్యంగా మహిళలు , వృద్ధులు పబ్లిక్ టాయిలెట్స్ లేక నాన ఇబ్బందులు పడుతున్నారని,అశ్వాపురం మండల కేంద్రం కావున ప్రజలు వివిధ పనుల మీద నిత్యం వస్తుంటారని,అదే విధంగా మొండికుంట చుట్టు పక్కల గ్రామాలు అయిన నెల్లిపాక బంజరు ,రామచంద్రపురం, మల్లెలమడుగు,కుర్వపల్లి,తుమ్మల చెరువు,వెంకటాపురం, మామిళ్ళవాయి,మరియు తదితర గ్రామాల వారు అశ్వాపురం,భద్రాచలం ,హైదరాబాద్, ఖమ్మం లాంటి పట్టణాలకు పోవాలన్న మొండికుంట రావాల్సిందే కావున వారి వెతలు (ఇబ్బందులు)లను దృష్టికి పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు,ప్రభుత్వ అధికారులు ప్రజల సౌకర్యం కోసం పబ్లిక్ టాయిలెట్‌లను నిర్మించాలని కోరారు.

## పెండింగ్ డిఏలను విడుదల చేయాలి

### సుజాతనగర్ మండల టిఎస్ యుటిఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఉపాధ్యాయుల పెండింగ్ డిఎలను వెంటనే విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. కొత్తగూడెం టీఎస్ యుటిఎఫ్ టీచర్ భవన్ లో ఆదివారం సుజాతనగర్ మండల కమిటీ సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా టీఎస్ యుటిఎఫ్ జిల్లా వైస్ ప్రెసిడెంట్ రాజయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులకు పెండింగ్ లో ఉన్నటువంటి పిఆర్సి అమలు చేయాలని పెండింగ్ డిఎలను మంజూరు చేయాలని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రస్తుతం సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. డీఎస్సీ-2008 కాంట్రాక్ట్ ఉపాధ్యాయులకు ఐ ఎం ఎఫ్ ఏస్ ఆధార్ అప్డేట్ చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

### సుజాతనగర్ మండల కమిటీ ఎన్నిక..

అధ్యక్షులుగా జి.రాజారావు, జనరల్ సెక్రెటరీగా ఎం.రాందాస్, వైస్ ప్రెసిడెంట్గా జయబాయి, వీరభద్రమ్మ, ట్రెజరర్ గా బి.భాస్కరరావు, సెక్రటరీలుగా సుజాత, కృష్ణకుమారి, నరసింహారావు, పద్మ, సబ్ కమిటీ మెంబర్ గా బి.సీతారాం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ మండల కమిటీ ఎన్నికలకు ఎన్నికల అధికారిగా జి.నాగేశ్వరావు హాజరయ్యారు. ఈ సమావేశానికి జిల్లా కోశాధికారి వెంకటేశ్వర్లు, జిల్లా కార్యదర్శులు తాపూరియా, బిక్కు, దాసు, ఈరు, శంకర్ తదితరులు పాల్గొన్నారు.






# మహిళ అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్ద పీఠ

## అర్హులై 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర

## ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పినపాక ఎమ్మెల్యే పాయం



**పినపాక (కరకగూడెం), మహా:** అర్హులై 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించడం జరుగుతుందని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆదివారం కరకగూడెం మండల కేంద్రంలో నిర్వహించిన. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని స్థానిక మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల అభ్యున్నతికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని. గ్రామీణ ప్రాంతాల్లో మహిళల జీవిత స్థాయిని మెరుగుపరచడానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రయత్నాలు చేస్తోందని ఆయన తెలిపారు. ప్రధానంగా అమలు అవుతున్న పథకాలలో ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, రేషన్ కార్డులు, ఆదర్శ పాఠశాలలో మహిళా అధ్యక్షురాలు నియామకం, విద్యార్థులకు ఏకరూప దుస్తులు కట్టించడం, ఆర్టీసీ బస్సుల కొనుగోలులో మహిళా సమాఖ్యల భాగస్వామ్యం, వడ్డీ రహిత రుణాలు, విద్యార్థుల వసతి మెస్ చార్జీల తగ్గింపు వంటి పథకాలు ఉన్నాయి. ఈ కార్యక్రమం ద్వారా మహిళలను ఆర్థికంగా స్వావలంబి, సామాజికంగా బలపరచడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆశీర్వదించి కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలని ఆయన అన్నారు. ప్రతిపక్షాల మాయమాటలకు ఎవరూ మోసపోకూడదని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్, టీపీసీసీ సభ్యులు చందా సంతోష్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు యర్ర సురేష్ , పోలెబోయిన తిరుపతయ్య, తోలెం నాగేశ్వరరావు, జలగం కృష్ణ, కార్యకర్తలు, మహిళలు, అధికారులు తహసీల్దార్ వి కాంతయ్య, ఆర్ ఐ పోలెబోయిన కృష్ణ ప్రసాద్ , ఐకెపి ఎపిఎం క్రాంతి, స్వయం సహాయక సంఘాల మహిళలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు..



# అంగరంగ వైభవంగా ఇరుముడి

**నేలకొండపల్లి, మహా:** మండలం లోని అప్పలనరసింహాపురం లో ఆదివారం అయ్యప్ప స్వామి మాలధారణ భక్తుల ఇరుముడి కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గురుస్వామి బోయిన పెద్ద గోవిందరావు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమం ను నిర్వహించారు. మొత్తం 26 మంది 41 రోజుల పాటు నియమ నిష్టలతో ప్రత్యేక పూజలు చేసి దీక్ష ను పూర్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు సాధు రమేష్రెడ్డి, నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ వెనికె జానకిరామయ్య, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజినీ, గడేటి నరసింహారావు యాదవ్ పాల్గొన్నారు.



# మహిళలు ఆర్థికంగా ఎదగడమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం,మహా:** మహిళలు ఆర్థికంగా బలోపేతం అయితే కుటుంబాలు బాగు పడతాయని, మహిళల ఉన్నతికి పటిష్ట కార్యాచరణ చేపట్టామని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.ఖమ్మం రూరల్ మండలం బైపాస రోడ్ లో టిసీవి రెడ్డి ఫంక్షన్ హాల్ లో పాలేరు నియోజకవర్గం నాలుగు మండలాల సహాయ సంఘాల మహిళలకు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయం ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి తో కలిసి జిల్లా కలెక్డర్ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని మొదటి విడత గ్రామీణ ప్రాంతాలలో ప్రారంభించామని తెలిపారు. 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీర అందించాలని లక్ష్యంతో ప్రభుత్వం ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టిందని, ప్రతి ఒక్కరికి చీర తప్పకుండా అందించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రభుత్వం తరపున ఇందిరమ్మ చీరలు ఇంటింటికి వెళ్లి అందజేయాలని అన్నారు. గ్రామాల్లో అర్హులైన అందరికి తప్పకుండా చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టాలని, ఏలాంటి లోటుపాట్లకు తావు ఇవ్వవద్దని స్పష్టం చేశారు. పెట్రోల్ పంపు, సోలార్ విద్యుత్ ప్లాంట్, ఆర్టీసీకి అద్దె బస్సుల ఏర్పాటు, ప్రభుత్వ కార్యాలయాల్లో ఇందిరమ్మ క్యాంటీన్ల ఏర్పాటు వంటి అనేక వ్యాపార అవకాశాలను మహిళా సంఘాలకు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉంటే కుటుంబ వ్యవస్థ బాగుపడుతుందని ప్రభుత్వం బలంగా విశ్వసిస్తుందని అన్నారు. జిల్లాకు ఇప్పటివరకు నియోజకవర్గాల వారిగా, మండలాల వారిగా, గ్రామాల వారిగా ఉన్న ప్రత్యేక అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా, మండల, గ్రామ మహిళా సమాఖ్యలు, సెర్ప్ సిబ్బందిని సమన్వయం చేసుకొని చీరల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతంగా చేపట్టాలని సూచించారు. పాలేరు నియోజకవర్గంలోని నాలుగు మండలాలలో అర్హులైన మహిళలు మొత్తం 53 వేల మందికి చీరెలు పంపిణీ సజావుగా జరిగే విధంగా అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు ఆఫీస్ ఇన్ చార్జ్ తుంబూరి దయాకర్ రెడ్డి మాట్లాడుతూ ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా ప్రభుత్వం రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న వివరించారు. స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేయాలనే ఉద్దేశ్యంతో మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తు న్నామని, అర్హులైన మహిళలందరికీ ఇందిరా మహిళా శక్తి చీరలు అందజేస్తామని తెలిపారు. పండగ వాతావరణం లో పాలేరు నియోజకవర్గం లో చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు.

# ఆదర్శ సమాజం కోసం నిరంతర కృషి

**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** ఆదర్శ పొరుగు, ఆదర్శ సమాజం అనే అంశంపై దేశ వ్యాప్తంగా జమాతే ఇస్లామి హింద్ పది రోజుల ఉద్యమ కార్యక్రమం చేపట్టిందని దీనిలో భాగంగా స్థానికంగా అనేక సామాజిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని జమాతే ఇస్లామీ హింద్ రుద్రంపూర్ రామవరం అద్యక్షుడు అబ్దుల్ మాజిద్ రబ్బానీ, సభ్యులు అబ్దుల్ బాసిత్, రహ్మతుల్లాహ్ హుస్సేనీ, అజ్మత్, మదార్ లు తెలిపారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ మన చుట్టూ ఉన్న వారితో మంచితనంతో వ్యవహరించాలని అదే నిజమయిన దైవ భక్తి అని పేర్కొన్నారు. సాటి మానవులతో సద్భావనతో మెలిగేలా చేయడమే ఉద్యమం లక్ష్యం అని నిర్వాహకులు తెలిపారు. మానవులందరి సృష్టి కర్త ఒక్కడే అని మానవులంతా ఆయన దాసులని వారికి ఎలాంటి కష్టం నష్టం వాటిల్లకుండా చూడాలని ఖురాన్ బోధనలను సర్వ వ్యాప్తి చేస్తూ సమాజంలో మానవుల మధ్య సత్ సంబంధాలు కలిగి ఉండేలా ప్రేరేపించడం జరుగుతుందన్నారు. కులమతాలకు అతీతంగా ఒకరి



పండుగలు పర్వదినాలను మరోకరు గౌరవించుకుంటూ పరస్పరం సహాయసహకారాలు అందించేలా కృషి చేయడం ఈ ఉద్యమం యొక్క ప్రధాన ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాయపాలెంలో కాంగ్రెస్‌కు కొత్త ఊపు


## తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాల చేరిక

**ఖమ్మం రూరల్ ,మహా:** పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. చేరిక సభలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కందుకూరి వెంకట్ నారాయణ, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాగమణి, బేతంపూడి రాయుడు, నాగండ్ల ఉపేందర్, కొమ్ము వెంకన్న, కొమ్ము నాగయ్య, వడ్లమూడి భాస్కర్, మద్దెల నాగయ్య, బేతంపూడి మధు, రామగిరి సత్యం, పడియాల వెంకట్ నారాయణ, జంపయ్య, రాజు, సుందర్ రావుతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.

# గడపగడపకూ ఎలక్షన్ ఫీవర్..!

## వీడిన రిజర్వేషన్ల చిక్కుముడి

- జనరల్ స్థానాల్లో మగవారికే షాక్
- మహిళా లోకానిదే పట్టం
- సింగరేణి , కామేపల్లి, ఏన్కూరులో ఏకపక్షం
- 39 సర్పంచ్ స్థానాలు గిరిజనులకే కట్టబెట్టిన గెజిట్
- సామాజిక సమీకరణాల కొత్త లెక్కలు
- బీసీ, ఎస్సీ కోటాల్లో అనూహ్య మార్పులు
- రాత్రికి రాత్రే మారిన అభ్యర్థుల తలరాతలు
- నామినేషన్ల పర్వానికి సర్వం సిద్ధం
- ఇక పల్లెల్లో కాసుల వర్షం



**ఖమ్మం బ్యూరో, మహా:** ఖమ్మం జిల్లా రాజకీయ చరిత్రలో నవంబర్ 22, 2025 ఒక కీలక మైలురాయిగా నిలిచిపోనుంది. జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల అధికారి విడుదల చేసిన అధికారిక గెజిట్, జిల్లాలోని గ్రామ పంచాయతీ ఎన్నికల ముఖచిత్రాన్ని పూర్తిగా ఆవిష్కరించింది. ఎన్నో రోజులుగా ఉత్కంఠగా ఎదురుచూస్తున్న రిజర్వేషన్ల జాబితా బయటకు రావడంతో, గ్రామాల్లోని రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా అలజడి మొదలైంది. ఏ సామాజిక వర్గానికి ఏ పీఠం దక్కిందో పూర్తి స్పష్టత రావడంతో, నిన్నటి వరకు దర్జాగా తిరిగిన నాయకులు నేడు డీలా పడగా, కొత్త ముఖాలు తెరపైకి వస్తున్నాయి. ముఖ్యంగా సింగరేణి వంటి మండలాల్లో ఏకపక్ష రిజర్వేషన్లు, జనరల్ స్థానాల్లో మహిళల ఆధిపత్యం ఈ ఎన్నికల్లో ప్రధాన చర్చనీయాంశంగా మారాయి.

### జిల్లా గణాంకాలు

జిల్లాలోని మొత్తం 20 మండలాల్లోని 571 గ్రామ పంచాయతీలకు మరియు 5,214 వార్డులకు ఎన్నికలు జరగనున్నాయి. గణాంకాలను లోతుగా పరిశీలిస్తే, కుసుమంచి, సింగరేణి మండలాలు జిల్లా రాజకీయాల్లో అత్యంత ప్రభావవంతమైనవిగా మారాయి. ఈ రెండు మండలాల్లో చెరో 41 గ్రామ పంచాయతీలు ఉండటం విశేషం. అయితే వార్డుల సంఖ్యలో కుసుమంచి మండలం 364 వార్డులతో జిల్లాలోనే అగ్రస్థానంలో ఉండగా, సింగరేణి మరియు తిరుమలాయపాలెం మండలాలు చెరో 356 వార్డులతో రెండవ స్థానంలో ఉన్నాయి. మరోవైపు రఘునాథపాలెం 37 జీపీలు, 308 వార్డులతో, పెనుబల్లి 33 జీపీలు, 298 వార్డులతో, నేలకొండపల్లి 32 జీపీలు, 300 వార్డులతో పెద్ద మండలాలుగా అవతరించాయి. చిన్న మండలాలుగా ఉన్న ఖమ్మం రూరల్ , సత్తుపల్లిలో కేవలం 21 పంచాయతీలు మాత్రమే ఉండటంతో, అక్కడ పోటీ తీవ్రత వేరే స్థాయిలో ఉండబోతోంది.

### సింగరేణి, కామేపల్లి, ఏన్కూరులో ఏకపక్షం

ఈ గెజిట్ విడుదల చేసిన అత్యంత సంచలనాత్మక విషయం సింగరేణి మండల రిజర్వేషన్లు. ఇక్కడి భౌగోళిక జనాభా పరిస్థితుల దృష్ట్యా, మొత్తం 41 సర్పంచ్ స్థానాలకు గాను షెడ్యూల్డ్ ఏరియా కింద ఏకంగా 39 స్థానాలను గిరిజనులకే (%ూు%) కేటాయించారు. ఇందులో 19 స్థానాలు ఎస్టీ మహిళలకు, 20 స్థానాలు ఎస్టీ జనరల్ కు రిజర్వ్ అయ్యాయి. కేవలం ఒక్కటంటే ఒక్క స్థానం మాత్రమే బీసీ మహిళకు, మరొకటి అన్-రిజర్వ్ (జనరల్) కు దక్కాయి. దీంతో సింగరేణి మండలంలో సర్పంచ్ పీఠం దాదాపు పూర్తిగా గిరిజన సామాజిక వర్గం చేతిలోనే ఉండనుంది. అలాగే కామేపల్లి మండలంలో కూడా 24 పంచాయతీలకు గాను 12 ఎస్టీ మహిళలకు, 12 ఎస్టీ జనరల్ కు కేటాయించి, 100 శాతం స్థానాలను గిరిజనులకే ఇవ్వడం మరో సంచలనం. ఏన్కూరు మండలంలోని 25 పంచాయతీల సర్పంచ్ స్థానాలు కూడా 100 శాతం ఎస్టీ వర్గానికే కేటాయించబడ్డాయి. మహిళా శక్తికి పట్టం.. సర్పంచ్, వార్డుల వారీగా లెక్కలు ఈసారి ఎన్నికల్లో 'నారీ శక్తి' ప్రభంజనం స్పష్టంగా కనిపిస్తోంది. నాన్-షెడ్యూల్డ్ ప్రాంతాల్లోని అన్-రిజర్వ్ (జనరల్) సర్పంచ్ స్థానాల కేటాయింపులో పురుషుల కంటే మహిళలకే ఎక్కువ సీట్లు దక్కడం గమనార్హం. జిల్లా వ్యాప్తంగా నాన్-షెడ్యూల్డ్ ఏరియాలో అన్-రిజర్వ్ మహిళలకు 124 సర్పంచ్ స్థానాలు కేటాయించగా, జనరల్ (పురుష/మహిళ) కు 112 స్థానాలు మాత్రమే దక్కాయి. వార్డు సభ్యుల విషయంలోనూ ఇదే ధోరణి కొనసాగింది. మొత్తం 5,214 వార్డుల్లో అన్-రిజర్వ్ మహిళా కోటాలో ఏకంగా 1,098 స్థానాలు కేటాయించబడ్డాయి. బీసీ మహిళలకు 263, ఎస్సీ మహిళలకు 292 వార్డు స్థానాలు దక్కడంతో గ్రామ పాలనలో మహిళల పాత్ర నిర్ణయాత్మకం కానుంది. నాన్-షెడ్యూల్డ్ ఏరియాలో బీసీ వర్గానికి 559 మహిళా వార్డులు, 263 జనరల్ వార్డులు కేటాయించడం ద్వారా సామాజిక న్యాయానికి పెద్దపీట వేశారు.

### కేటాయింపులు పరిశీలిస్తే

మండలం వారీగా సర్పంచ్ స్థానాల కేటాయింపులను నిశితంగా పరిశీలిస్తే పూర్తి స్థాయి సామాజిక సమీకరణాలు అర్థమవుతాయి. కుసుమంచి మండలంలో ఉన్న 41 పంచాయతీలకు గాను ఎస్టీలకు 12, ఎస్సీలకు 8, బీసీలకు 3, అన్-రిజర్వ్ వర్గానికి 18 స్థానాలు కేటాయించారు. పెనుబల్లి మండలంలో 33 పంచాయతీలు ఉండగా, అందులో 10 ఎస్టీలకు, 4 ఎస్సీలకు, 4 బీసీలకు, 15 జనరల్ కు కేటాయించారు. రఘునాథపాలెం మండలంలో 37 పంచాయతీలు ఉండగా, ఇక్కడ ఎస్టీలకు 9, ఎస్సీలకు 8, బీసీలకు 2, జనరల్ కు 18 సర్పంచ్ స్థానాలు దక్కాయి. తిరుమలాయపాలెం మండలం 40 పంచాయతీలతో కీలకంగా నిలవగా, ఇక్కడ ఎస్టీలకు 7, ఎస్సీలకు 9, బీసీలకు 5, జనరల్ కు 19 స్థానాలు కేటాయించారు. నేలకొండపల్లి మండలంలో 32 పంచాయతీలకు గాను జనరల్ కు 18 స్థానాలు దక్కగా, ఎర్రుపాలెం మండలంలోని 31 పంచాయతీల్లో జనరల్ కు 19 స్థానాలు కేటాయించారు. తల్లాడ మండలంలో 27 పంచాయతీలు ఉండగా, అక్కడ బీసీలకు 6, ఎస్సీలకు 4, ఎస్టీలకు 1, జనరల్ కు 16 స్థానాలు దక్కాయి. దళిత సామాజిక వర్గాలకు (%హజ%) అధిక ప్రాధాన్యత లభించిన మండలాల్లో బోనకల్ మరియు మధిర ఉన్నాయి. బోనకల్ మండలంలోని 22 పంచాయతీల్లో 7 స్థానాలు ఎస్సీలకు కేటాయించగా, మధిర మండలంలోని 27 పంచాయతీల్లో 5 స్థానాలు ఎస్సీలకు దక్కాయి. కొనిజర్ల మండలంలో 27 పంచాయతీలకు గాను బీసీలకు 5, ఎస్సీలకు 4 స్థానాలు కేటాయించారు. వైరా మండలంలో 22 పంచాయతీలు ఉండగా, అక్కడ జనరల్ కు 13, బీసీలకు 5, ఎస్సీలకు 4 స్థానాలు దక్కాయి. వేంసూర్ మండలంలో 26 పంచాయతీలకు గాను ఎస్టీలకు 1, ఎస్సీలకు 4, బీసీలకు 6, జనరల్ కు 15 స్థానాలు కేటాయించారు. ముదిగొండ మండలంలో 25 పంచాయతీలకు గాను 15 జనరల్ కు, 6 బీసీలకు, 4 ఎస్సీలకు కేటాయించారు. జిల్లాలోనే అతి తక్కువ పంచాయతీలు కలిగిన ఖమ్మం రూరల్ , సత్తుపల్లి మండలాల్లో (చెరో 21 జీపీలు), ఖమ్మం రూరల్ లో జనరల్ కు 13 సీట్లు దక్కగా, సత్తుపల్లిలో 11 సీట్లు దక్కాయి. ఈ విధంగా మొత్తం 20 మండలాల్లోని 571 పంచాయతీలకు గాను జిల్లా వ్యాప్తంగా ఎస్టీలకు 171, ఎస్సీలకు 110, బీసీలకు 54, అన్-రిజర్వ్ (జనరల్) కు 236 సర్పంచ్ స్థానాలు ఖరారయ్యాయి. వార్డుల విషయానికి వస్తే, మొత్తం 5,214 వార్డుల్లో జనరల్ కు 2,421, ఎస్టీలకు 1,161, ఎస్సీలకు 935, బీసీలకు 697 స్థానాలు కేటాయించబడ్డాయి. అధికారిక గెజిట్ విడుదలతో ఖమ్మం జిల్లాలోని 571 గ్రామాల భవితవ్యంపై నెలకొన్న సందిగ్ధత తొలగిపోయింది. రిజర్వేషన్లు అనుకూలించిన వారు సంబరాల్లో మునిగిపోగా, ప్రతికూలంగా మారిన వారు ప్రత్యామ్నాయ మార్గాలను అన్వేషిస్తున్నారు. రాబోయే రోజుల్లో నామినేషన్ల ప్రక్రియ, ప్రచారం, పోలింగ్ తో ఖమ్మం జిల్లా పల్లెలు ఒక రాజకీయ యుద్ధక్షేత్రాన్ని తలపించనున్నాయి.




# స్థానిక సమరానికి రిజర్వేషన్లు ఖరారు

## మండల కేంద్రంలో మహారాణులెవరు..?

## 31 పంచాయతీలు, 290 వార్డులకు రిజర్వేషన్లు విడుదల

**దమ్మపేట, మహా:** ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న ఆశావహులకు రిజర్వేషన్లు ఖరారు తో మొదటి ఘట్టం పూర్తైయింది. ఆదివారం అనధికారికంగా విడుదలైన రిజర్వేషన్ల జాబితా చూసి కొందరు ఖంగుతింటే మరికొందరికి నూతన ఉత్తేజాన్ని పెంచింది. మండల కేంద్రానికి సర్పంచ్ స్థానం మాత్రం జనరల్ మహిళ విభాగం రిజర్వేషన్ కావడంతో ప్రతి ఒక్కరికి పోటీలో పాల్గొనే అవకాశాలు దక్కాయని కొందరు సంతోష సంబరాల్లో మునిగిపోయారు. మరికొందరికి ఈ విషయం అంతగా రుచించకపోతుందని చెప్పవచ్చు. ఎందుకంటే అప్పటి వరకు బిసి జంట్ అవుతుందనుకున్న మేజర్ పంచాయతీ రిజర్వేషన్ ఒక్కసారిగా మహిళ ల చేతిలో కి చేజారిపోతుందనే నిరాశ కొందరిలో బహిర్గతం కావడం భాధాకరం. ఏది ఏమైనప్పటికీ మండల వ్యాప్తంగా 31 పంచాయతీ లలో ,290 వార్డుల్లో రిజర్వేషన్ ప్రక్రియ పూర్తైయ్యింది. ఈ మేరకు అనధికారికంగా రిజర్వేషన్ జాబితా బహిర్గతం అయ్యింది. దాని వివరాలు ఇలా ఉన్నాయి.

| | |
|---|---|
| 1.ఆకినేపల్లి -యస్టీ జనరల్ | 17. మొండివర్రె -యస్టీ జనరల్ |
| 2.అల్లిపల్లి -యస్టీ జనరల్ | 18. ముష్టిబండ -యస్టీ మహిళ |
| 3.అంకంపాలెం - యస్టీ జనరల్ | 19. నాచారం -యస్టీ జనరల్ |
| 4.ఆర్లపెంట - యస్టీ మహిళ | 20. నాగుపల్లి -యస్టీ జనరల్ |
| 5. బాలరాజు గూడెం -యస్టీ మహిళ. | 21. పార్కలగండి-యస్టీ మహిళ |
| 6. దమ్మపేట - జరల్ మహిళ | 22. పట్వారిగూడెం -యస్టీ జనరల్ |
| 7. గణేష్ పాడు -యస్టీ జనరల్ | 23. పెద్దగొల్లగూడెం-యస్టీ జనరల్ |
| 8. గండుగులపల్లి -యస్టీ మహిళ | 24. పూచుగూడెం -యస్టీ జనరల్ |
| 9. జగ్గారం - యస్టీ జనరల్ | 25. రాచూరుపల్లి - యస్టీ మహిళ |
| 10. జె.బంజర్ -జనరల్ | 26. సీతారాంపురం-యస్టీ మహిళ |
| 11. కొమ్ముగూడెం -యస్టీ మహిళ | 27. శ్రీరాంపురం -యస్టీ మహిళ |
| 12. లింగాలపల్లి-యస్టీ జనరల్ | 28. తాటిసుబ్బన్నగూడెం -యస్టీ మహిళ |
| 13. మల్కారం -యస్టీ మహిళ | 29. తొట్టిపంపు -యస్టీ మహిళ |
| 14. మందలపల్లి -యస్టీ జనరల్ | 30. వడ్లగూడెం -యస్టీ మహిళ |
| 15. మారప్పగూడెం -యస్టీ జనరల్ | 31. గున్నేపల్లి - యస్టి మహిళ |
| 16. మొద్దులగూడెం -యస్టీ మహిళ | |

**రిజర్వేషన్లు ఖరారయ్యాయి. వీటితో పాటుగా 290 వార్డుల కు కూడా ఖరారు చేశారు. నేటి నుండి స్థానిక సమరానికి సై అంటూ వీరులు కసరత్తులు ,ఎత్తులకు పై ఎత్తులతో గ్రామాలలో సందడి నెలకొంటుంది. ఎన్నికల సమరంలో మండలకేంద్రానికి పంచాయతీ పీఠం పై ఆ మహారాణి ఎవరో... వేచి చూద్దాం.**

# వైరా ఏసీపీగా పి.శ్రీనివాస్..

**వైరా, మహా:** వైరా పోలీస్ సబ్ డివిజన్ నూతన ఏసీపీగా పి.శ్రీనివాస్ నియమితులయ్యారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని జీహెచ్ఎంసీలో డీఎస్పీగా విధులు నిర్వర్తిస్తున్న ఆయన్ను వైరాకు బదిలీ చేస్తూ డీజీపీ బి.శివధర్ రెడ్డి ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు. వైరా ఏసీపీగా పనిచేసిన రెహమాన్ గత సెప్టెంబర్ 30న పదవీ విరమణ పొందడంతో, గత 52 రోజులుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. వాస్తవానికి ఈ ఏడాది మే నెలలోనే తెలంగాణ పోలీస్ అకాడమీ (టీజీపీఏ)లో ఏసీపీగా ఉన్న ఎస్.సారంగపాణికి ఇక్కడ పోస్టింగ్ ఇచ్చినప్పటికీ, కొన్ని సాంకేతిక కారణాల వల్ల రెహమాన్‌నే పదవీ విరమణ వరకు కొనసాగించారు. రెహమాన్ రిటైర్మెంట్ తర్వాత ఖాళీ అయిన ఈ స్థానంలోకి సారంగపాణి తిరిగి బాధ్యతలు స్వీకరిస్తారని అంతా భావించారు.



# కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు ప్రసన్నకు మణుగూరు అధ్యక్షుడు నవీన్ శుభాకాంక్షలు



**మణుగూరు, మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నకు మణుగూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పీరినాకి నవీన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఆదివారం విలేకరులతో మాట్లాడారు. పార్టీ కోసం కష్టపడి, మహిళా కాంగ్రెస్‌ను గ్రామ స్థాయికి విస్తరించిన నాయకురాలకు వచ్చిన ఈ బాధ్యత కాంగ్రెస్‌లో కష్టపడ్డవారికి లభించే గుర్తింపుకు నిదర్శనమన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఒత్తిళు ్లు, అక్రమ కేసులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా కార్యకర్తలకు అండగా నిలిచిన దేవి ప్రసన్నకు అధ్యక్ష పదవి రావడం జిల్లాలో కార్యకర్తలకు ఉత్సాహాన్నిస్తుందన్నారు. ఈ నియామకానికి సహకరించిన సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు, నేతలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# చీరల పంపిణీ విజయవంతం చేయండి



**నేలకొండపల్లి, మహా:** తెలంగాణ ప్రభుత్వం అందించే ఉచిత చీరల పంపిణీ కార్యక్రమం ను విజయవంతం చేయాలని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు కోరారు. మండల కేంద్రంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.. ప్రభుత్వం ఇందిరా మహిళ శక్తి పేరుతో అందించే చీరలను సోమవారం పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. 18 ఏళ్లు దాటిన యువతులకు కూడ చీరలు అందించనున్నట్లు తెలిపారు. మండలం లోని అనంతనగర్, కోరట్లగూడెం, చెన్నారం తదితర గ్రామాలలో చీరల పంపిణీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అదే విధంగా కోనాయిగూడెం లో వివిధ పార్టీలకు చెందిన పలు కుటుంబాలు కాంగ్రెస్ లో చేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం కు రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వ్యక్తిగత సహాయకులు తుంబూరు దయాకర్ రెడ్డి చేతుల మీదుగా చీరల పంపిణీ, పార్టీలో చేరికలు జరుగుతుందని పేర్కొన్నారు. కావునా నాయకులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు సకాలంలో హాజరు కావాలని కోరారు. ఈ విలేకర్ల సమావేశంలో మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, బచ్చలకూరి నాగరాజు, పాకనాటి కన్నారెడ్డి. కొచ్చేర్ల శ్రీనివాసరావు, కొమ్మినేని విజయ్బాబు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ సర్కార్‌పై తిరుగుబాటు ఖమ్మం నుంచే




**ఖమ్మం, మహా:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజల తిరుగుబాటు ఖమ్మం జిల్లా నుంచే మొదలవుతుందని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని విధాలా విఫలమైందని ఆయన విమర్శించారు. నవంబర్ 29న నిర్వహించనున్న "దీక్షా దివస్" సన్నాహక సమావేశం ఆదివారం మధ్యాహ్నం ఖమ్మం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఎంపీ రవిచంద్ర పార్టీ శ్రేణులకు, ముఖ్య నాయకులకు దిశానిర్దేశం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని చెప్పి కాంగ్రెస్ నాయకులు మోసం చేశారని, ఈ విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని ఎంపీ వద్దిరాజు సూచించారు. కాంగ్రెస్ నాయకుల బెదిరింపులు, వేధింపులు, పెట్టే కేసులకు ఏ మాత్రం భయపడకుండా పార్టీ శ్రేణులంతా సంఘటితమై ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. త్వరలో జరగబోయే పంచాయతీ ఎన్నికల సందర్భంగా జిల్లాలోని అత్యధిక సర్పంచ్, ఎంపీటీసీ, ఎంపీపీ, జడ్పీటీసీ స్థానాలతో పాటు, ఆ తర్వాత జరిగే మున్సిపాలిటీ ఎన్నికల్లోనూ విజయఢంకా మోగించి ఖమ్మం సత్తా చాటాలని కార్యకర్తలను కోరారు. ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ 2009 నవంబర్ 29న "తెలంగాణ తెచ్చుడో–కేసీఆర్ సచ్చుడో" అంటూ చేపట్టిన ఆమరణ నిరాహార దీక్షను స్మరించుకుంటూ, వచ్చే శనివారం నిర్వహించే "దీక్షా దివస్" కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి ప్రసంగిస్తూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కూరాకుల నాగభూషణం, లింగాల కమల్ రాజ్, ఉప్పల వెంకటరమణ, పగడాల నాగరాజు, సుబ్బారావు, పగడాల నరేందర్, బెల్లం వేణు, ఖమర్, తిరుమల్ పాల్గొన్నారు.

# రసవత్తరంగా మారిన అభ్యర్థుల ఎంపిక

## నిరాశ చెందిన అశావాహులు...

### పలు చోట్ల రెబల్ పోటీ కి సై అంటున్న నేతలు



**నేలకొండపల్లి, నవంబర్ 23 మహా:** పంచాయతీ పోరు కు సిద్ధం కావటంతో గ్రామాలలో అభ్యర్థుల ఎంపిక రసవత్తరంగా మారుతుంది. నేలకొండపల్లి మండలం లోని 32 గ్రామ పంచాయతీలలో ఎస్టీ లకు– 4, ఎస్సీ లకు –7, బీసీ లకు –4, జనరల్ అభ్యర్థులకు 17 స్థానాలను రిజర్వ్ కావటంతో ఆశావాహేల పరిస్థితి తారుమారైంది. నిన్నటి వరకు తానే గ్రామాలలో సర్పంచ్ అభ్యర్థిని అంటూ గొప్పలు చెపుకుని అనుచరులను వెంట వేసుకుని విందులు చేసిన నాయకుల ఆశలు ఆడియాసలు అయ్యాయి. చాలా పంచాయతీలలో ద్వితీయ శ్రేణి నాయకులు స్థాయి కి మించి అందినకాడికల్లా అప్పులు తెచ్చి ఖర్చులు చేశారు. తీరా రిజర్వేషన్ వచ్చే సరికి మారటంతో పరిస్థితి తలకిందులైంది. తాజాగా బయటకు వెళ్లాలంటేనే ఆలోచిస్తున్నారు. ఇక మరి కొన్ని పంచాయతీలలో జనరల్ స్థానం కేటాయించిన చోట తాను కూడ బరిలో ఉన్నానని సంకేతాలు పంపుతున్నారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం బీసీ లకు పార్టీ పరంగా 42 శాతం ఇవ్వాలని నిర్ణయించటంతో జనరల్ స్థానాలలో కూడ బీసీ లకు ఇవ్వాలని కార్యచరణ ను రూపొందించారు.

#### మోటాపురం బరిలో కృష్ణారావు

మండలం లోని మోటాపురం గ్రామ పంచాయతీ జనరల్ కు కేటాయించటంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సోసైటీ మాజీ డైరెక్టర్రావెళ్ల కృష్ణారావు పంచాయతీ బరిలో నిలుస్తున్నట్లు ప్రకటించారు. తొలుత పార్టీ అదిష్టానం ను ఒప్పించి టిక్కెటు ను సాధించేందుకు చాపకింద నీరులా ప్రయత్నాలు చేస్తున్నారు. కాగా ఇతర పార్టీల కు చెందిన నాయకుల మద్దతు కోరినట్లు సమాచారం. అవసరమైతే స్వతంత్ర అభ్యర్థిగా బరిలో నిలించేందుకు తన అనుచరులతో సమావేశాలు నిర్వహిస్తున్నారు. మొత్తం మీద మోటాపురం పంచాయతీ అభ్యర్థి ఎంపిక రసవత్తరంగా మారుతుంది. బరిలో నిలిచేదెవరు...ఏ పార్టీలు ఎవరితో కలుస్తాయి...అనే విషయాల పై గ్రామంలో సందిగ్ధత నెలకొంది.

## జేడీ సారయ్యను వెంటనే అరెస్టు చేయాలి



**ఖమ్మం సిటీ, మహా:** భారత నాస్తిక సమాజం ఆధ్వర్యంలో జరిగిన ప్రజావేదికల సాక్షిగా అర్చకులను, పురోహితులను, మరియు బ్రాహ్మణులను కించపరుస్తూ పాటలు పాడిన జేడీ సారయ్యను వెంటనే అరెస్టు చేయాలని ధూప దీప నైవేద్య అర్చక సంఘం ఖమ్మం జిల్లా శాఖ డిమాండ్ చేసింది. ఈ మేరకు జేడీ సారయ్య బృందం తీరును వారు తీవ్రంగా ఖండించారు. భారతీయ సనాతన సంప్రదాయాలను అవహేళన చేస్తూ, సమాజంలో కులాల మధ్య చిచ్చుపెట్టేలా వ్యవహరించిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఖమ్మం మూడవ పట్టణ (త్రీటౌన్) పోలీస్ స్టేషన్లో అర్చక సంఘం నాయకులు లిఖితపూర్వక ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవజ్జల ప్రసాద్ శర్మ మాట్లాడుతూ, జేడీ సారయ్య తన పాటల ద్వారా అర్చక, పురోహిత వృత్తులను నిర్వహిస్తున్న వారిని కించపరచడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ఎన్నో తరాల నుండి సమాజంలో అన్ని వర్గాల వారు తమ కుల వృత్తులను ఆధారం చేసుకుని సామరస్యంగా జీవనం సాగిస్తున్నారని, ఇలాంటి సమయంలో జేడీ సారయ్య వంటి వారి చేష్టలు సమాజ హితానికి చేటు కలిగిస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజలలో కులాల పట్ల వ్యతిరేకతను పెంచేవిధంగా, హిందూ ధార్మిక విశ్వాసాలను దెబ్బతీసేలా ప్రవర్తిస్తున్న ఇలాంటి వారిని ఉపేక్షించకూడదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు మునగలేటి రమేష్ శర్మ, ప్రధాన కార్యదర్శి మరింగంటి భార్గవాచార్యులు, నాయకులు బలగం శివప్రసాద్ శర్మ, ఆమంచి సురేష్ శర్మ తదితరులు పాల్గొన్నారు. వీరందరూ కలిసి పోలీసులకు ఫిర్యాదు అందజేశారు. అలాగే ఖమ్మం జిల్లా డి.డి.ఎన్ అర్చక సంఘం తరపున కార్యవర్గ సభ్యులు కె. చంద్రశేఖర్ శర్మ, ఎన్. ఉదయ్ శర్మ, ఎస్. సీతారామయ్య శర్మ, బి. ఉమేష్ శర్మ మరియు ఇతర అర్చకులు ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొని తమ మద్దతును తెలిపారు.

## ఇందిరా మహిళా శక్తి చీరలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక..



**అశ్వాపురం, మహా:** ఇందిరా మహిళా శక్తి చీరలు మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు.ఆదివారం మండల కేంద్రం ఎంపీడీఓ కార్యాలయంలోని రైతు భవన్ లో ఏర్పాటుచేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పాయం ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందిరా మహిళా శక్తి చీరలు రాష్ట్రం లోని మహిళల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలు స్తున్నాయని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతు లు కల్పన, మరమ్మతుల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మహిళా సంఘాలకు అందించామని తెలి పారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన రెండోరోజు నుంచే మహి ళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తుందని తెలి పారు. ఇందిరమ్మ ఇండ్లు మహిళల పేరిట ఇస్తున్నామని వివరించారు. ప్రతి ప్రభుత్వ పథకం అమలులో మహిళల కు అధిక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. వారి ఆర్థిక ప్రగతితో రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వాములు కావాలనే ఉద్దే శ్యంతో పథకాలకు రూపకల్పన చేస్తున్నారన్నారు. అర్హులైన ప్రతి మహిళకు ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల అధికారులు ,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణి చేసిన ఎమ్మెల్యే

### పేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం



**కారేపల్లి, మహా :** కారేపల్లి మండలం భాగ్యనగర్‌తండా, పోలంపల్లి గ్రామాల్లో ఇందిరమ్మ చీరలను వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ తన సతీమణితో కలిసి ఆదివారం పంపిణి చేశారు. ఈ సందర్బంగా ఏర్పాటు చేసినసభలలో ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళ సాధికారితకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, రూ. 500 లకు గ్యాస్ సిలిండర్, ఉచిత విద్యుత్ ఇస్తూ మహిళలలు సముచిత స్థానం కల్పింస్తుందన్నారు. మహిళలకు గౌరవించుకోవటం బాధ్యతగా భావించిన ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను పంపిణి చేపట్టిందన్నారు. ఈకార్యక్రమంలో ఐకేపీ ఏపీఎం పిడమర్తి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్, సోసైటీ డ్కెరక్టర్ బానోత్ హీరాలాల్, మాజీ ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరినందరాజ్, మాజీ సర్పంచ్ దారావత్ భద్రునాయక్, నాయకులు గుగులోత్ భీముడు, దారావత్ హేమలత బాలాజీ, నాగవేణి, గుగులోత్ హర్షానాయక్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి ప్రధాన కార్యాలయం ముందు నిరసన




**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని ఏఐటియుసి, ఐఎన్టియుసి, సిఐటియుల కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తగూడెం సింగరేణి ప్రధాన కార్యాలయంలో జరిగిన సమావేశంలో వారు పాల్గొని వ్యతిరేకించారు. అనంతరం ప్రధాన కార్యాలయం ఎదుట నిరసన తెలిపారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ సెంట్రల్ కార్యదర్శి వంగ వెంకట్ మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఒక దిక్కున కార్మిక హక్కుల కోసం పోరాటాలు చేసే ట్రేడ్ యూనియన్ లని నిర్వీర్యం చేసే కుట్ర చేస్తుందని కేంద్రంపై మండిపడ్డారు. సింగరేణి సంస్థను మెల్లగా కేంద్ర ప్రభుత్వం ప్రయివేటిరణ వైపు తీసుకెళ్తుందన్నారు. కార్మికులను 12గంటల పనిని చేయిస్తూ శ్రమ దోపిడి చేస్తున్న బడా పెట్టుబడిదారులను పెంచి పోషిస్తుందని మోదీ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఈ కార్మిక 44 చట్టాలను నాలుగు కోడులుగా విభజించి కార్మిక హక్కులను కాల రాస్తున్నాయని మండిపడ్డారు. ఈ కోడ్ ల విధానాన్ని రద్దు చేయాలని ముక్తకంఠంతో డిమాండ్ చేశారు. ఈ నాలుగు లేబర్ కోడ్ ల వల్ల కార్మిక సంఘాలు ఉండకూడదని కుట్రతో కేంద్రంలో బిజెపి ప్రభుత్వం లేబర్ చట్టాలను తెచ్చిందని కార్పొరేట్ శక్తులకు లాభం చేసే ఈ నాలుగు కోడ్ల అమలు వెంటనే ప్రభుత్వం రద్దు చేయాలని కోరారు. నాలుగు కోడ్లను వెంటనే రద్దు చేయకపోతే నిర్వదిక సమ్మెకు సైతం వెనుకాడబోమని యాజమాన్యాన్ని జాతీయ సంఘాలు హెచ్చరించాయి. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, సహాయ కార్యదర్శి సామల రాము, ఎర్రగాని కృష్ణయ్య, ఐ ఎన్ టీ యు సి నాయకులు త్యాగరాజన్, ఆల్బర్ట్, పీతాంబరం, సిఐటియు నాయకులు మంద నర్సింహా రావు, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# అనసూర్యమ్మ...ఉమ్మడి కుటుంబానికి ఆదర్శం



**పినపాక, మహా:** నేటి సమాజం ఆదర్శంగా తీసుకోవలసిన ఓ పేదింటి పెద్ద కోడలు అనసూయమ్మ కథ ఇది. ఆప్యాయత అనురాగాలకు ఆదర్శంగా నిలిచిన యగమాటి అనసూర్యమ్మ కొద్ది కాలంగా అనారోగ్యంగా ఉంటూ ఆదివారం మధ్యాహ్నం మరణించారు.

## అనసూర్యమ్మ...
## ఉమ్మడి కుటుంబానికి ఆదర్శం.

అది 1955 వ సంవత్సరం.కరువు కాటకాలకి పుట్టినిల్లు అయిన నల్లగొండ జిల్లా నుంచి పినపాక మండలం దుగినేపల్లి గ్రామానికి మెట్టినింట పెద్ద కోడలుగా అడుగుపెట్టిన రోజులు.అప్పటికి ఆమెకు నిండా 16 ఏళ్లు లేవు.అత్త మామ,తన భర్త తో పాటు,భర్త తోడపుట్టిన ముగ్గురు సోదరులు,ఒక సోదరితో ఉమ్మడి కుటుంబంలో తను ఒక భాగం అయ్యింది.మెట్టినింట అడుగుపెట్టిన నాటినుండి ఆ ఉమ్మడి కుటుంబంలో అన్ని తానై ముందుండి మరుదులు,మరదలికి పెళ్లిళ్లు మొదలు అన్ని కార్యక్రమాలలో పెద్ద కోడలుగా ముందుండి నడిపిస్తూ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులలో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపుని తెచ్చుకుంది అనసూయ.ఆ ఉమ్మడి కుటుంబంలో అనసూర్యమ్మ చేయి కలపనిదే ఏ కార్యక్రమం కూడా మొదలుపెట్టేవారు కాదంటే అప్పటి ఉమ్మడి కుటుంబంలో అనసూయకి ఆ కుటుంబ సభ్యులు ఇచ్చే గౌరవమర్యాదలకు ప్రత్యేక స్థానం ఉండేది. తన తోటి కోడళ్లను తన సొంత చెల్లెలుగా భావిస్తూ, వారి పిల్లలను సైతం తన పిల్లలకంటే ఎక్కువగా ప్రేమిస్తూ తన ఆత్మీయతను చాటుకునేది.కాలక్రమంలో ఆ కుటుంబ సభ్యులు వేరుపడినా నేటికీ అనసూయ ఆప్యాయత వారి గుండెల్లో పదిలమే.ఆ కాలంలో నాగళ్ళ సేద్యంతోనే పంట పురుడు పోసుకునేది. ఇంటికి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్న చెలక చేనుకి తల మీద పట్టెడన్నం మొసుకుని,బురదలో నడిచిన రోజులు అనేకం అని అనసూయ తన ముని మనవలు,మనవరాన్లతో చెప్పేది.ప్రస్తుతం ఆ కుటుంబ సభ్యుల సంఖ్య 70 మందికి పైగా ఉంది.ఈ క్రమంలో అనసూర్యమ్మ మరణం వారిని శోకసముద్రంలో ముంచింది.

## అనుబంధాలకు, కుటుంబ బంధాలకు యువత విలువ ఇవ్వాలి

ప్రస్తుత డిజిటల్ యుగంలో ఎవరికి వారే యమునా తీరే అనే విధంగా బిజీ బిజీ జీవితం గడుపుతున్నారు.ఆర్టిఫిషియల్ అనుబంధాలే తమ లైఫ్ స్టేటస్ గా నేటి యువత పోకడ ఉంది. చరవాణి చేతిలో లేనిదే క్షణమొక యుగంలా భావించే యువత, బరువు బాధ్యతలు లేని బంధాలు కోరుకుంటున్న మర మనుషులు బంధాలకు అనుబంధాలకు పెద్దపీట వేయాలి.




## నూతన అధ్యక్షుడికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు

**మహా,ఖమ్మం (చింతకాని):** ఖమ్మంజిల్లాడీసీసీఅధ్యక్షుడిగా నూతన అధ్యక్షున్ని ఎన్నుకున్న సందర్భంగానూతిసత్యనారాయణనిమధిరఅమ్మఫౌండేషన్ చైర్మన్ మల్లునందినివిక్రమార్క ఆధ్వర్యంలోశుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోచింతకానికాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కూరపాటికిషోర్,జిల్లా కాంగ్రెస్ నాయకులు కిలారి మనోహర్, ప్రొద్దుటూరు గ్రామ శాఖఅధ్యక్షుడుబ్రహ్మంతదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజల మధ్యే నాయకుడు..

**మధిర, మహా:** ప్రజా సంబంధాలను మెరుగుపరుచుకుంటూ, ప్రజల సుఖదుఃఖాల్లో పాలుపంచుకోవడంలో తాను ఎప్పుడూ ముందుంటానని స్థానిక ప్రజా నాయకుడు లింగాల కమల్ రాజ్ మరోసారి నిరూపించుకున్నారు. ఆదివారం మధిర నియోజకవర్గ పరిధిలో జరిగిన పలు శుభకార్యాలకు ఆయన హాజరై సందడి చేశారు. వివాహం, ఇరుముడి, ఓణీల వేడుకలు... ఇలా మూడు వేర్వేరు కార్యక్రమాల్లో పాల్గొని, ఆయా కుటుంబాలతో ఆప్యాయంగా ముచ్చటించారు. ముందుగా మధిర మండలం జాలిముడి గ్రామానికి వెళ్ళిన కమల్ రాజ్, అక్కడ వెంకట క్రిష్ణారెడ్డి కుమారుడి వివాహ వేడుకలో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించి, అక్కడ ఉన్న గ్రామస్తులతో, బంధుమిత్రులతో స్నేహపూర్వకంగా మాట్లాడారు. అనంతరం మధిర మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ దీరావత్ మాధవి నివాసానికి చేరుకున్నారు. అక్కడ ఆమె భర్త శ్రీనివాసరావు అయ్యప్ప మాలధారణలో భాగంగా నిర్వహించిన ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని, స్వాములకు మరియు కుటుంబ సభ్యులకు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. తరువాత బంజారా కాలనీకి చెందిన ఆవుల వెంకటరావు కుమార్తె ఓణీల అలంకరణ వేడుకకు హాజరై, చిన్నారిని ఆశీర్వదించారు. ఒకే రోజు వరుసగా మూడు శుభకార్యాల్లో పాల్గొనడం, ప్రతిచోటా ప్రజలతో మమేకమవడం ద్వారా కమల్ రాజ్ స్థానికంగా ఒక పాజిటివ్ వాతావరణాన్ని నింపారు. నాయకుడు తమ ఇంటి వేడుకకు రావడంతో ఆయా కుటుంబాలు ఆనందం వ్యక్తం చేశాయి. ఈ పర్యటనలో లింగాల కమల్ రాజ్ వెంట మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ చిత్తారు నాగేశ్వరరావు, మండల పార్టీ కార్యదర్శి బొగ్గుల భాస్కరరెడ్డి, మధిర మున్సిపల్ ఫ్లోర్ లీడర్ వై.వి. అప్పారావు, ఇతర ముఖ్య నాయకులు బొగ్గుల వీరారెడ్డి, నాగులవంచ రామారావు, షేక్ సైదా, ఆవుల గోపి, ఆవుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సంక్షేమ పథకాల అమలులో దేశానికి ఆదర్శం

- ఆడబిడ్డల సంక్షేమం ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యం
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిది
- పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు






**బూర్గంపహాడ్ మహా:** సంక్షేమ పథకాలు అమలులో దేశానికి ఆదర్శంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం నిలుస్తుందని పినపాక నియోజకవర్గ శాసన సభ్యులు పాయం అన్నారు. బూర్గం పహాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో జమలారెడ్డి అధ్యక్షతన ఆదివారం ఏర్పాటు చేసిన ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా పాయం మాట్లాడుతూ ఆడబిడ్డల సంక్షేమం ప్రజా ప్రభుత్వంలోనే సాధ్యమవుతుందని ఇప్పటికే ఆడబిడ్డలకు వరంగా పలు సంక్షేమ పథకాలు అందించామని అన్నారు. దేశ అభివృద్ధికి ఇందిరాగాంధీ చేసిన సేవలను గుర్తు చేశారు. తెలంగాణ ఆడబిడ్డలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సిరిసిల్ల చేనేత చీరల నీ రాష్ట్రవ్యాప్తంగా ఆడబిడ్డలకు అందించేందుకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని రెండు సంవత్సరాల వ్యవధిలలోని ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. మహిళల సంక్షేమమే లక్ష్యంగా తొలుతా ప్రారంభించిన పథకం ఉచిత ఆర్టీసీ ప్రయాణం అని పేర్కొన్నారు. ఉచిత విద్యుత్ ఉచిత గ్యాస్ పంపిణీ వంటి పథకాలు ఇప్పటికే అమలవుతున్నాయని తెలిపారు. ప్రతి పేదోడి ఇంటికల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని మొదటి దఫలో ఇప్పటికే పలువురు ఇందిరమ్మ ఇల్లు నిర్మించుకున్నారని రాబోయే రోజుల్లో మరిన్ని ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇస్తామని దళారులు మాట నమ్మి మోసపోవద్దు అని మరోసారి తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు రానివారు నేరుగా తనని కలవాలని అధికారుల ద్వారా ఎంక్వయిరీ చేయించి అర్హులై ఉంటే తప్పకుండా ఇల్లు ఇప్పించే బాధ్యత నాదని భరోసా ఇచ్చారు. ఆడబిడ్డలకు చీరలు అందించటం ఆనందంగా ఉందని గత ప్రభుత్వంలో బతుకమ్మ చీరల పేరుతో నాసిరకం చీరలు అందించారని మన ప్రభుత్వం మన తెలంగాణలోనే సిరిసిల్లలో నేతన్న లు తయారు చేసిన చీరలను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న డ్వాక్రా మహిళలకు రేషన్ కార్డు ఉన్న ప్రతి ఆడబిడ్డకు చీరను అందించానున్నామని పేర్కొన్నా రు మొదటి దఫలో9840 చీరలు మండలానికి చేరాయని ప్రతి గ్రామంలోని డ్వాక్రా గ్రూపు సంఘాలకు వాళ్ల వారి వివో ఏల ద్వారా ప్రతి ఇంటికి చీరలు అందిస్తారని తెలియజేశారు. మొదటి ద ఫాలో రానివారికి రెండవ దఫాలో చీరలు అందించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అనంతరం మండలంలోని ప్రతి గ్రామం నుంచి ఒక్కొక్క వివో ఏ సభ్యురాలను పిలిచి చీరను అం దించారు. మండలంలోని 32 మంది లబ్ధిదారు లకు కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు అందించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కె ఆర్ కె ప్రసాద్, పార్టీ నాయకులు కార్యకర్తలు వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత షుగర్, బిపి రోగాలకు వైద్య పరీక్షలు

**మణుగూరు, మహా :** మణుగూరులో తెలంగాణ చౌరస్తా వద్ద లయన్స్ క్లబ్ మణుగూరు ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం ఉచిత షుగర్, రక్తపోటు (బి.పి) నిర్ధారణ పరీక్షలు, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. శిబిరం వద్దకు వచ్చిన ప్రజలకు ఉచితంగా షుగర్, బిపి వైద్య పరీక్షలు నిర్వహించే ఫలితాలను తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ ప్రెసిడెంట్ షేక్ మీరా హుస్సేన్, ప్రోగ్రాం చైర్పర్సన్%-%జోన్ చైర్ పర్సన్ ముత్తం శెట్టి నాగేశ్వరరావు మాట్లాడుతూ.. ఉరుకులు పరుగుల జీవితంలో మారుతున్న ఆహారపు అలవాట్లు, జీవన విధానం కారణంగా షుగర్ వ్యాధి వేగంగా విస్తరిస్తోందన్నారు. సరైన ఆహార నియమాలు, వ్యాయామం, ముందస్తు జాగ్రత్తలు పాటిస్తే షుగర్ వ్యాధిని అదుపులో ఉంచవచ్చన్నారు. ప్రివెన్షన్ ఇస్ బెటర్ దేన్ క్యూర్ అనే మాట ప్రతిఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని సూచించారు. కార్యక్రమంలో డిస్ట్రిక్ట్ చైర్‌పర్సన్ డాక్టర్ దుస్సా సమ్మయ్య, చింతపల్లి శ్రీరాములు (రాంబాబు), క్లబ్ ట్రెజరర్ ఆడ బాల నాగేశ్వరరావు, క్లబ్ సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.



# ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం ఒక చారిత్రాత్మక ఘట్టం

## దేశం గర్వించదగ్గ విశ్వవిద్యాలయాన్ని ప్రారంభించబోతున్నాం

## డిసెంబర్ 2న ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ

## ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల పరిశీలనలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు





**భద్రాద్రి బ్యూరో, మహా:** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో తొలి విశ్వవిద్యాలయంగా అభివృద్ధి చెందుతున్న డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవం జిల్లాకు చారిత్రాత్మక ఘట్టమని రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ సహకార చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటనను పురస్కరించుకుని యూనివర్సిటీ ఆవరణలో చేపడుతున్న ఏర్పాట్లను ఆదివారం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభ్యులు జారే ఆదినారాయణ, తెల్లం వెంకట్రావు, కోరం కనకయ్య, రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ తదితరులతో కలిసి సమగ్రంగా పరిశీలించారు. వేదిక స్టేజ్ శిలాఫలకం అతిథుల వసతి మీడియా సెంటర్ పార్కింగ్ రాకపోకలు వంటి అంశాల పరిశీలన అనంతరం ప్రతిపాదిత ఏర్పాట్లను తక్షణమే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను మంత్రి ఆదేశించారు. ముఖ్యమంత్రి పర్యటనలో భద్రతా వ్యవస్థలో ఎటువంటి లోపం లేకుండా అన్ని శాఖలు పోలీసు విభాగంతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అనంతరం నిర్వహించిన సమీక్షా సమావేశంలో అన్ని విభాగాలు చేపట్టాల్సిన బాధ్యతలను శాఖలవారీగా మంత్రి స్పష్టంగా వివరించారు. అనంతరం పత్రికా సమావేశంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ దేశంలో ఇప్పటివరకు లేని ప్రత్యేక సబ్జెక్టులతో ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ను తెలంగాణ ప్రభుత్వం స్థాపిస్తున్నదని పేర్కొన్నారు. గతంలో సింగరేణి సంస్థ నిర్వహించిన స్కూల్ ఆఫ్ మైన్స్ ను గుర్తుచేస్తూ, 1996లో జిల్లాలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల అవసరాన్ని గుర్తించి అధికారిక గుర్తింపుకు కృషి చేసిన విషయాన్ని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విశ్వవిద్యాలయం లేమి దృష్ట్యా ఈ విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, సాధారణ విశ్వవిద్యాలయాలకు భిన్నంగా భూగోళ శాస్త్రాలు, సహజ వనరులు, ఖనిజ పరిశోధనలకు ఉపయోగపడే విధంగా దేశ భవిష్యత్తుకు దోహదం చేసే ప్రత్యేక విశ్వవిద్యాలయం అవసరమని ముఖ్యమంత్రి భావించారని తెలిపారు. జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ సూచనలతో రూపొందించిన ప్రతిపాదనను ప్రభుత్వం నిపుణులతో కలిసి ఆరు నెలలపాటు పరిశీలించి సాధ్యతా నివేదిక ఆధారంగా అసెంబ్లీలో అధికారికంగా ప్రకటించిందని మంత్రి వివరించారు. 'ఖనిజ సంపదలకు పుట్టినిల్లు'గా నిలిచిన కొత్తగూడెం జిల్లా అరుదైన ఖనిజాల లభ్యతతో ఎర్త్ సైన్స్ యూనివర్శిటీ స్థాపనకు అత్యుత్తమ ప్రదేశంగా ఎంపికైందని ఆర్థిక సవాళ్లు ఉన్నప్పటికీ భవిష్యత్ తరాల విద్య కోసం ప్రభుత్వం ప్రత్యేక కట్టుబాటుతో యూనివర్సిటీ అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. దేశ ఆర్థిక సంస్కరణలకు మార్గదర్శకుడైన దేశానికి పదేళ్లు ప్రధానిగా సేవలందించిన డాక్టర్ మన్మోహన్ సింగ్ సేవలను గుర్తిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యూనివర్సిటీకి ఆయన పేరు పెట్టాలని నిర్ణయించారని మంత్రివర్గం అసెంబ్లీ ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. 300 ఎకరాల విస్తీర్ణంలో జాతీయ రహదారి పక్కనే అభివృద్ధి చెందుతున్న ఈ యూనివర్సిటీ భవిష్యత్తులో ప్రపంచ స్థాయి పరిశోధనా సంస్థగా నిలవనున్నదని చెప్పారు. ప్రజా పాలన చేపట్టి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యమంత్రి జిల్లాల పర్యటనలు ఖరారు చేసినట్టు ఆయన వివరించారు. దీనిలో భాగంగా డిసెంబర్ 2న మన జిల్లాకు యూనివర్సిటీ ప్రారంభానికి ముఖ్యమంత్రి రానున్నారని ప్రారంభోత్సవం అనంతరం బహిరంగ సభ ఉంటుందని వివరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలు భారీ ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనం, ట్రైనీ కలెక్టర్ సౌరభ్ శర్మ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పసుపులేటి వీరబాబు, కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కె.సుజాత, పాల్వంచ డీఎస్పీ కె.సతీష్, పాల్వంచ తహసిల్దార్ తదితరులు పాల్గొన్నారు.




# కార్మిక హక్కుల్ని హరిస్తున్న లేబర్ కోడ్‌లు

**మణుగూరు, మహా:** దేశంలో నయా ఉదారవాద ఆర్థిక విధానాలను కేంద్ర ప్రభుత్వం దూకుడుగా అమలు చేయడంతో దేశం ఆర్థిక సంక్షోభంలోకి నెట్టబడిందని, కార్పొరేట్ల ప్రయోజనాల కోసం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్ లను వెంటనే ఉపసంహరించుకోవాలని సీఐటీయూ అఖిల భారత కోశాధికారి ఎం సాయిబాబు డిమాండ్ చేశారు. భద్రాద్రి జిల్లా సీఐటీయూ నాలుగో మహాసభలు ఆదివారం మణుగూరు కిన్నెర కళ్యాణ మండపంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. సీఐటీయూ సీనియర్ నాయకుడు ఎంవి అప్పారావు జెండా ఆవిష్కరించాగా అమరవీరులు కూకట్ల శంకర్, ఎర్ర శ్రీకాంత్ చిత్రపటాలకు ఎం సాయిబాబు, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి బి మధు పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. మహాసభలకు హాజరైన ప్రతినిధులు అమరవీరుల స్తూపం వద్ద జోహార్లు అర్పించారు. అనంతరం సాయిబాబా మాట్లాడారు. దేశంలో 50 కోట్ల కార్మికుల హక్కులను హరించే విధంగా మోడీ ప్రభుత్వం లేబర్ కోడ్ లను తీసుకొచ్చిందన్నారు. 8 గంటల పని దినాన్ని 12 గంటలకు మార్చడం బానిసత్వం విధించడమేనన్నారు. కార్మిక చట్టాలను తుంగలో తొక్కి తెచ్చిన కోడ్ లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్రోద్యమం ద్వారా వచ్చిన హక్కులపైనా మోడీ ప్రభుత్వం గొడ్డలివేటు వేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం కనీసం రూ.26 వేల వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ, గ్రాట్యూటీ వ్యవస్థలు గోల్మాల్ అవ్వడం, పది మందికి తక్కువ కార్మికులు ఉన్న యూనిట్లను తనిఖీల నుంచి మినహాయించడం వల్ల భద్రత, ఆరోగ్య పరిస్థితులు దారుణంగా దెబ్బతింటాయని ఆందోళన వ్యక్తం చేశారు. సంపద సమానంగా పంచే దేశ నిర్మాణం కోసం పోరాటాల్ని బలోపేతం చేయాలని ఈ సందర్భంగా సీఐటీయూ నాయకత్వం పిలుపునిచ్చింది. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు అన్నవరపు కనకయ్య, సీఐటీయూ జిల్లా అధ్యక్ష%-%కార్యదర్శులు ఏజే రమేష్, కె బ్రహ్మాచారి, ఆహ్వాన సంఘం గౌరవ అధ్యక్షులు నెల్లూరి నాగేశ్వరరావు, రుద్ర నాగరాజు, చిట్టిబాబు, జిల్లా నాయకులు జి. పద్మ, పిట్టల అర్జున్, గద్దల శ్రీనివాసరావు, ఈసం వెంకటమ్మ, ఎస్.ఏ. నబి, దొడ్డ రవికుమార్, కె. సత్య, బి. వెంకటరాజు, నర్సారెడ్డి, సోషల్ మీడియా రాష్ట్ర నాయకుడు పిట్టల రవి, ఆహ్వాన సంఘం కోశాధికారి సత్రపల్లి సాంబశివరావు, సీఐటీయూ మండల కన్వీనర్ కొడిశాల రాములు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రేపాకుల శ్రీనివాస్, హెవీ వాటర్ ప్లాంట్ ఎస్‌డబ్ల్యూఎఫ్ కార్యదర్శి పోతురాజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు ఆర్థికంగా బలోపేతానికి ప్రభుత్వం కృషి

**దమ్మపేట /ములకలపల్లి,నవంబర్ 23 మహా:** మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడానికి ,సామాజిక ,రాజకీయ రంగాలలో ముందంజలో ఉండే విదంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని అశ్వారావుపేట శాసన సభ్యులు జారె ఆదినారాయణ అన్నారు. ఆదివారం ఆయన ములకలపల్లి మండలంలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించడానికి వచ్చిన ఎమ్మెల్యే జారెకు కార్యకర్తలు ,అభిమానులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం మండల రెవిన్యూ కార్యాలయంలో తహశీల్దార్ భగవాన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిదిగా ఎమ్మేల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్వయం శక్తి మహిళా సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం జరిగిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ సుస్థిరమైన పాలన అందించడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ,తన సహచర మంత్రి వర్గంలో అహర్నిశలు శ్రమిస్తున్నారని గుర్తు చేశారు. అదే విదంగా మహిళలు ఆర్ధికంగా బలోపేతం కావడానికి స్వయం సహాయక సంఘాలకు రుణాలను మంజూరు చేశారని ,వడ్డీలను తిరిగి వారివారి ఖాతాలలో జమ చేశారని తెలిపారు. మహిళా శక్తి తో రాజకీయ ,సామాజిక అభివృద్ధి సాదించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ వాసం రాణి ,ఆత్మ కమిటీ చైర్మన్ సుంకవల్లి వీరభద్రరావు , మాజీ జడ్పీటీసీ బత్తుల అంజిబాబు , తాంద్ర ప్రభాకర్ రావు ,కారం సుధీర్ బాబు ,కాంగ్రెస్ కార్యకర్తలు ఉన్నారు.ఋు

